క్లుప్తంగా

రేపటి నుంచి ఆధార్ ప్రత్యేక శిబిరాలు

కపిలేశ్వరపురం: మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం నుంచి ఆధార్ నవీకరణ శిబిరాలు నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ కె.రత్నకుమారి తెలిపారు. సోమ, మంగళవారాల్లో వెదురుమూడి, వాకతిప్ప నల్లూరు సచివాలయాలు, 28, 29 తేదీల్లో అంగరలోని శ్రీసిద్ధార్థ కళాశాల, కోరుమిల్లి సచివాలయాల్లోనూ ప్రత్యేక ఆధార్ వైద్య శిబిరాలను నిర్వహించనున్నామన్నారు. ఆయా శిబిరాల్లో కపిలేశ్వరపురం, వల్లూరు, టేకి సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్లు ఇనుమర్తి మల్లేశ్వరరావు, కోరా దొరబాబు, ఫణీంద్ర సేవలందిస్తారని ఎంపీడీఓ తెలిపారు. విద్యాపరమైన అంశాల్లో ప్రభుత్వ లబ్ధిని పొందేందుకు సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు సర్టిఫికెట్లు పక్కాగా నవీకరించనున్నామన్నారు. విద్యార్థులు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ రత్నకుమారి తెలిపారు.

భగవద్గీత పఠనంతో వాక్ చాతుర్యం పురోగతి

కాజులూరు: భగవద్గీత పఠనంతో వాక్ చాతుర్యం పురోగతి చెందటంతో పాటు ఆధ్యాత్మిక చింతన కలుగుతుందని సమరసతా సేవా ఫౌండేషన్ మండల కన్వీనర్ కంచి గోవిందు అన్నారు. ఆదివారం ఆర్యావటం చందాల వారిపేట రామాలయం వద్ద పలు పాఠశాల విద్యార్థులకు భగవద్గీత పఠనంపై అవగాహన తరగతులు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ భగవద్గీత శ్లోకాలు పఠించటం ద్వారా విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెరగటమే కాకుండా వాక్‌చాతుర్యం మెరుగుపడుతుందని తెలుగు భాషా, సంస్కృతిపై పూర్తి స్థాయిలో అవగాహన కలుగుతుందన్నారు.

పోలింగ్ స్టేషన్లు సందర్శించిన అధికారి



వెలగతోడు పోలింగ్ స్టేషన్‌ను సందర్శించి దరఖాస్తులు పరిశీలిస్తున్న ఓటరు నమోదు అధికారి తేజేశ్వరరావు

మండపేట: మండలంలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లను ఓటరు నమోదు అధికారి పి.తేజేశ్వరరావు ఆదివారం పరిశీలించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లను సందర్శించారు. స్పెషల్ క్యాంపెయిన్ డేస్‌లో భాగంగా ఓటరు నమోదు కోసం ఏర్పాటు చేసిన దరఖాస్తుల ప్రక్రియను ఆయన పర్యవేక్షించారు. ఓటరు నమోదు కోసం నియమించిన సిబ్బంది సందేహాలను తేజేశ్వరరావు నివృత్తి చేశారు. శని, ఆదివారాల్లో నిర్వహించిన స్పెషల్ క్యాంపెయిన్‌లలో మొత్తం 285 దరఖాస్తులు అందినట్టు తెలిపారు. ఫారం 6కు 132 మంది దరఖాస్తు చేసుకోగా ఫారం 7 కు 91, ఫారం 8 కు 62 దరఖాస్తులు అందాయన్నారు. వీటిని పరిశీలించిన అనంతరం ఓటు నమోదు అవుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బీఎల్‌వోలు, రెవెన్యూ సిబ్బంది వున్నారు.

డ్వాక్రా మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

ఆలమూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకుని డ్వాక్రా మహిళలు పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతో పాటు ఆర్థిక స్వావలంబన సాధించాలని ఏపీఎం ఎం.ధనరాజు అన్నారు. మండలంలోని చెముడులంకలో డ్వాక్రా మహిళలకు (ఉమెన్ లీడ్ ఎంటర్‌ప్రైజెస్) వ్యక్తిగత లోన్ల మంజూరుపై నిర్వహించిన అవగాహన స్థానిక ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ ఎం.వెంకటరమణ పాల్గొని డ్వాక్రా సభ్యులు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఏపీఎం మాట్లాడుతూ మహిళలు చేపట్టే వివిధ వ్యాపార కార్యకలాపాలకు పీఎంఈజీపీ పీఎంఎఫ్ఈ, ముద్ర లోన్, విశ్వకర్మ, స్వయం సిద్ధ, నారీ శక్తి, నారీభేరి, ఎంఎస్ఎంఈ, స్టాండప్ ఇండియా, స్వయం సమృద్ధి తదితర పథకాలు దోహద పడుతున్నాయన్నారు. వీటి ద్వారా చిరు వ్యాపారులు తాము నిర్వహించుకునే వ్యాపారాన్ని బట్టి బ్యాంకుల ద్వారా అర్హులైన వారు రుణాలు పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. వీఓఏలు వెంకటలక్ష్మి, విజయలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

సాగు తీరు మారేనా..?

- ప్రతిసారీ ఇబ్బందులే
- అధికారుల సూచనలకు ఫలితమేదీ?

రామచంద్రపురం: పంట కాలాన్ని ముందుకు తీసుకురావాలన్న అధికారులు లక్ష్యం నెరవేరడం లేదా....? అందుకు రైతులు సహకరించటం లేదా...? లేక వారిని చైతన్యం చేయచటంలో వ్యవసాయ శాఖ అధికారులు విఫలమవుతున్నారా.. అనే అనుమానాలు రాక తప్పటం లేదు. తొలకరి పూర్తయ్యే సమయంలో రైతులు పడుతున్న పాట్లు ప్రతిసారీ జరుగుతూనే ఉన్నాయి. ఒక నెల ముందుగా నాట్లు వేయాలని రైతులకు అధికారులు సూచిస్తున్నా ఆ విధంగా జరగడం లేదు ఎందుకని...? ప్రస్తుతం తొలకరి సాగు నవంబర్ నెల చివరకు వచ్చినా ఇంకా మాసూళ్లు చేస్తూనే ఉన్నారు రైతులు. ఓ పక్కన వాతావరణంలో తేడాలతో రైతులు ఉరుకులు పరుగుల మీద హడావుడిగా మాసూళ్లు చేస్తూ ధాన్యాన్ని రోడ్లపైకి తెస్తున్నారు.

పంట కాలం ముందుకు సాగదా..?

ఏటా సాధారణంగా జూన్ నెలాఖరు నాటికి నారుమడులు మొదలెట్టి జూలై నెలాఖరు నాటికి నాట్లు ప్రారంభిస్తే అక్టోబర్ మాసాంతం నాటికి లేదా.. నవంబర్ మొదటివారానికి మొత్తం వరి మాసూళ్లు పూర్తవ్వాల్సి ఉంది. ఆ విధంగా జరిగితే నవంబర్ రెండో వారం నుంచి డిసెంబర్ నెలల్లో వచ్చే తుపాన్ల ధాటి నుంచి రైతులు గట్టెక్కే అవకాశం ఉంది. కానీ ఆ విధంగా జరగడం లేదు. కొన్నేళ్లుగా తొలకరిలో పంట మాసూళ్లు ఆలస్యం అవుతూనే ఉంటుంది. దీనికి కారణంగా రైతులు నాట్లు వేయటం ఆలస్యం కావడమేనని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. వేసవిలో కాలువ నీరు విడుదల చేసినప్పటి నుంచి వ్యవసాయాధికారులు నాట్లు వేసి త్వరితగతిని పూర్తి చేయాలని రైతులకు చైతన్య సదస్సులు పెట్టి చెబుతున్నామని ప్రకటనలు చేస్తున్నా అది ఏ మేరకు సఫలీకృతమవుతుందో తెలియడం లేదు.



ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతు

రామచంద్రపురం నియోజకవర్గంలో కె.గంగవరం, రామచంద్రపురం, కాజులూరు మండలాల్లో ఏటా తొలకరిలో సుమారుగా 54 వేల ఏకరాల్లోను, మండపేట నియోజకవర్గంలో సుమారుగా 58 వేల ఎకరాల్లోను వరిసాగు చేస్తుంటారు. తీర ప్రాంతం కావటంతో ఏటా నవంబర్ నెల నుంచి డిసెంబర్ నెలల్లో ఈ ప్రాంతంలో తుపాన్లు వస్తుంటాయి. గత ఆరేళ్లుగా ఈ ప్రాంత రైతులకు తుపాన్ల తాకిడి ఎంతో కొంత తగులుతూనే ఉంది. దీంతో ఈ సమయానికి రైతులు కోతలు కోయడం, పంట పనల మీద ఉండటం, లేదా ధాన్యం వరి చేలలోనే ఉండిపోవడటంతో ధాన్యం తడిచిపోయి రంగు మారిపోతున్నాయి. ప్రస్తుత తొలకరి పంట మాసూళ్లు చివరి దశకు చేరుకుని ధాన్యాన్ని ఆరబెట్టి అమ్ముకునేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. కాగా ఈనెల 27, 28 తేదీల్లో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడి వాయుగుండంగా మారే సూచనలున్నాయని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. దీనికి తోడు గత రెండు రోజులుగా ఆకాశ మేఘావృతం కావడంతో సరైన ఎండ లేక ధాన్యం ఎండబెడుతున్నా తేమ రావడం లేదు. దీంతో ధాన్యం అమ్ముకునేందుకు రైతులకు ఆలస్యం అవుతుంది.

ప్రభుత్వానిదే బాధ్యత..?

పంట నాట్లు సమయంలో రుణాలు సమయానికి మంజూరు చేయకపోవటం, రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలకు జమచేయకపోవటం వంటివి సాగు ఆలస్యం అవ్వడానికి కారణాలుగా చెబుతున్నారు. సాగునీటిని సక్రమంగా విడుదల చేయకపోవడంతో పాటుగా రెండో పంటలో ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం శ్రద్ధ వహించకపోవటం పట్లే పంట సమయం వృథా అవుతుందని రైతులు అంటున్నారు. దీంతో పంట చేతికందకపోగా పూర్తి స్థాయిలో ఏటా రైతులు నష్టపోతున్నారు. ఈ పద్ధతికి స్వస్తి చెప్పేందుకు ఇప్పటి నుంచే ప్రభుత్వం, వ్యవసాయాధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

> **అధికారుల సూచనలు పాటించాలి**
>
> 
>
> రైతులను చైతన్యం చేసేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహిస్తున్నాం. రైతులు వ్యవసాయాధికారుల సూచనల మేరకు సాగు పద్ధతులు చేస్తే సమయానుకూలంగా పంట సాగు అవుతుంది. వాతావరణంతో ఇబ్బందులు లేకుండా మాసూళ్లు చేసుకోవచ్చు. రైతులు తప్పనిసరిగా నీటి యాజమాన్య పద్ధతులను పాటించడంతో పాటుగా పంట సాగులో తగు సూచనలు పాటిస్తే మేలు జరుగుతుంది.
>
> – సత్యప్రసాద్, మండల వ్యవసాయాధికారి, రామచంద్రపురం

108 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

కాజులూరు: తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలంటూ 108 వాహనాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం గొల్లపాలెం పీహెచ్‌సీ వద్ద ఉద్యోగ సంఘం సభ్యులు పి.విజయ్‌కుమార్, కె.గంగరాజు, సీహెచ్ సత్యప్రసాద్ తదితరులు ఆందోళనలు చేపట్టి డిమాండ్లతో కూడిన కరపత్రాలను గ్రామంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులకు అందజేశారు. వారు మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా తమకు జీతాలతో పాటు వాహన నిర్వహణ ఖర్చులు సక్రమంగా అందడం లేదన్నారు. ఉద్యోగ నిర్వహణ కష్టతరంగా మారిందని ఈ విషయంపై పలుమార్లు ప్రభుత్వానికి వినతి పత్రం ఇచ్చినా పట్టించుకోలేదన్నారు. తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ 26న చలో విజయవాడ చేపట్టి మహాధర్నా నిర్వహిస్తున్నామని అప్పటికి ప్రభుత్వం స్పందించకుంటే నిరవధిక సమ్మె చేపడతామన్నారు.

ద్వారపూడిలో ఉచిత వైద్య శిబిరం

మండపేట: మండలంలోని ద్వారపూడిలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కాకినాడకు చెందిన మరిచాయే హెల్త్ కేర్ సౌజన్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ల జోగేశ్వరరావు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన శిబిరంలో పరీక్షలు చేయించుకున్నారు. గ్రామస్తులు అధిక సంఖ్యలో విచ్చేసి పరీక్షలు చేయించుకున్నారు. బీపీ, షుగర్, ఇతర ఆరోగ్య సమస్యలకు వారు పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆసుపత్రి సిబ్బంది వేగుళ్లను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

పీడీఎస్‌యూ స్వర్ణోత్సవ సభ విజయవంతం చేయండి

రామచంద్రపురం: విప్లవ విద్యార్థులు, అమరవీరుల స్ఫూర్తితో డిసెంబర్ 5న జరిగే పీడీఎస్‌యూ 50 వసంతాల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా స్వర్ణోత్సవ సభను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. పీడీఎస్‌యూ 50 వసంతాల మేఘగర్జన పోరాట స్ఫూర్తి సభ పోస్టర్లను, పాటల లోగోను స్థానిక ఆల్ ఏపీ గవర్నమెంట్ ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ హాలులో ఆవిష్కరించారు. ఈ సభలో పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కిరణ్‌కుమార్, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్ధు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాను ప్రసాద్ అరుణోదయ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.భీమశంకరం, పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు. డిసెంబర్ 5న విద్యార్థి అమరవీరుల పోరాట స్ఫూర్తి సభను జయప్రదం చేయాలని విద్యార్థులు యువకులు, మేధావులు, విద్యార్థి సంస్థల యాజమాన్యాలు, జర్నలిస్టులు, న్యాయవాదులు, టీచర్లు, ప్రజలకు వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాజారెడ్డి వీర, వెంకట్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.



స్వర్ణోత్సవ సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కిరణ్‌కుమార్, సిద్ధు తదితరులు

సందడి చేసిన పూర్వ విద్యార్థులు

రామచంద్రపురం రూరల్: మండలంలోని ద్రాక్షారామ శ్రీనివాస శైల ఐటీఐ 1991–93 బ్యాచ్ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం సందడిగా జరిగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఐటీఐ నుంచి కెరీర్‌లో తాము ఎదిగిన విధానాలను ఒకరికొకరు చెప్పుకుంటూ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. అప్పటి గురువు ప్రస్తుత ప్రిన్సిపాల్ అయిన సీహెచ్ సత్యనారాయణ, పీవీఎస్ఎం ప్రసాద్, అప్పటి కరస్పాండెంట్లు కారుమూరి చిన్న, కారుమూరి సుబ్రహ్మణ్యం, అప్పటి పూర్వ విద్యార్థి ప్రస్తుతం కళాశాల నిర్వాహకుడు యనమదల శ్రీనివాస్ తదితరులను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.



ద్రాక్షారామ ఐటీఐలో కలసిన పూర్వ విద్యార్థులు

సమాజాభివృద్ధికి బ్రాహ్మణులు పాటుపడాలి

- సినీనటుడు శ్రీపాద జిత్‌మోహన్ మిత్రా
- సందడిగా వన సమారాధనలు

మండపేట: సమాజాభివృద్ధికి బ్రాహ్మణులు తమ వంతు కృషి చేయాలని సినీనటుడు శ్రీపాద జిత్ మోహన్ మిత్రా పేర్కొన్నారు. మండపేట బ్రాహ్మణ సేవాసంఘం ఆధ్వర్యంలో ఆదివారం కార్తిక వన సమారాధన జరిగింది. కార్యక్రమానికి అవసరాల వీర్రాజు అధ్యక్షతన వహించారు. ముఖ్య అతిథులుగా ఏపీసీసీ సభ్యుడు గిడుగు రుద్రరాజు, ఉమ్మడి జిల్లా బ్రాహ్మణ సేవా సంఘ అధ్యక్షుడు దంతుర్తి సత్యప్రసాద్, టీటీడీ పాలక మండలి మాజీ సభ్యుడు డొక్కా నాగబాబు, కాకినాడ మాజీ కార్పొరేటర్ సాలిగ్రామ లక్ష్మీప్రసన్న, కందర్ప హనుమాన్, కొత్తూరు శ్రీనివాస్ హాజరయ్యారు. జిత్ మోహన్ మిత్రా మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని రంగాల్లో బ్రాహ్మణులు ముందుండాలన్నారు. సినీనటుడు అశోక్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి వ్యవస్థ ఉన్న రోజుల్లో బ్రాహ్మణ కుటుంబాలుగా మహోన్నతంగా ఉండేవన్నారు. బతుకుతెరువు కోసం పలుచోట్ల స్థిరపడిన వారిలో బ్రాహ్మణులు ఎక్కువగా ఉన్నారన్నారు. మరో సినీ నటుడు డాక్టర్ సుదర్శన్ కూడా మాట్లాడారు. జిత్‌మోహన్ మిత్రాను కరసేవకుడు కడియాల ప్రసాద్, సినీనటులు, అశోక్ కుమార్, సుదర్శన్ తదితరులను బ్రాహ్మణ సంఘం సత్కరించింది. కార్యక్రమంలో గరిమెళ్ళ నాగేశ్వరరావు, శివకోటి శేష సుబ్రహ్మణ్యం, కేసరి విద్యాసాగర్, అవసరాల ధర్మరాజు, ఏడిద సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. సుమారు 5000 మంది బ్రాహ్మణులు ఈ వన మహోత్సవంలో పాల్గొన్నారు.

ఉల్లాసంగా..ఉత్సాహంగా

రాయవరం: మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం వన సమారాధనలు ఉల్లాసంగా.. ఉత్సాహంగా సాగాయి. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన వన సమారాధనల్లో పెద్ద ఎత్తున ఆయా వర్గాల వారు పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆటపాటలతో గడిపారు. ఈ సందర్భంగా వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు.



రాయవరం మండలం పసలపూడి వన సమారాధనలో బాలికల నృత్య ప్రదర్శన

రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

పసలపూడిలో వేమన రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వన సమారాధనలో గ్రామానికి చెందిన రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు చింతా సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కర్రి త్రినాథ రెడ్డి, ఉపాధ్యక్షుడు తాడి చంద్రశేఖరరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు, మహిళలకు మ్యూజికల్ చైర్స్, బాల్స్ విత్ వాటర్ గ్లాసెస్, మూవింగ్ బాల్ ఆన్ వాటర్, లెమన్ స్పూన్ వంటి పలు విభాగాల్లో ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే రాయవరంలో శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో కూడా వన సమారాధన నిర్వహించారు. పలు రకాల ఆటలపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. వివిధ గ్రామాల్లో నిర్వహించిన కార్తిక వన సమారాధనలను పురస్కరించుకుని ఉసిరి చెట్టు వద్ద కార్తిక దామోదరుడికి పూజాదికాలు నిర్వహించారు.



పసలపూడిలో రంగుల రాట్నంపై చిన్నారుల సందడి



మండపేటలో జిత్ మోహన్‌మిత్రాను సత్కరిస్తున్న బ్రాహ్మణ సంఘం

రేపు కొత్తపేటలో మెగా రక్తదాన శిబిరం

కొత్తపేట: జితేంద్ర సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్టు ఫౌండేషన్ చైర్మన్ అండ్ ఫౌండర్ మట్టపర్తి జితేంద్రకుమార్ తెలిపారు. సహస్ర బ్లడ్ సెంటర్ వారితో స్థానిక ఆర్ఎస్ బీసీ కన్వెన్షన్ హాలులో ఈ రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. తమ సేవా ఫౌండేషన్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారికి సహస్ర బ్లడ్ సెంటర్ ద్వారా, నేరుగా రక్తదాతల నుంచి రక్తదానం చేయిస్తున్నట్టు తెలిపారు. దానిలో భాగంగా తాజాగా నిర్వహిస్తున్న శిబిరంలో రక్తదానం చేయడానికి ఇప్పటి వరకూ 106 మంది రక్తదాతలు ముందుకు వచ్చి పేర్లు నమోదు చేసుకున్నారని జితేంద్ర తెలిపారు. ఇంకా ఎవరైనా ఉంటే అందుకు ముందుకు రావాలని కోరారు. ఆ మేరకు రక్తదాతలతో పాటు అత్యవసరంగా రక్తం అవసరమైన వారు సెల్:9966772333, 9966772666 నంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని ఆయన కోరారు.

శ్రీకృష్ణతత్వం అర్థం కావాలి

అయినవిల్లి: ఎక్కడా తగ్గాలి, ఎక్కడ నెగ్గాలి, ఎలా ప్రవర్తించాలి అన్నీ అర్థం కావాలంటే శ్రీకృష్ణతత్వం అర్థం కావాలని నల్లచెరువు అంతర్జాతీయ శ్రీకృష్ణమందిర్ నిర్వాహకుడు సుందర శ్రీనివాస్‌దాస్ ప్రభూజీ అన్నారు. ఆదివారం ప్రభూజీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణునికి విశేష పూజలు చేశారు. అనంతరం శ్రీనివాస్‌దాస్ ప్రభూజీ భగవద్గీతను బోధించారు. గీతామృతాన్ని, నామాన్ని పారాయణ చేశారు. అధిక సంఖ్యలో స్వామిని దర్శించి స్వామి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి



బ్రహ్మం గారి మఠం సెంటర్‌లో ప్రమాదభరితంగా ఉన్న మలుపు

కాజులూరు: కాకినాడ, కోటిపల్లి రహదారిలో కాజులూరు మండలం ఆర్యావటం వద్ద ఉన్న మలుపులు ప్రమాదాలకు నిలయంగా మారాయి. ముఖ్యంగా దొరగారి మకాం, బ్రహ్మంగారి మఠం సెంటర్లలో ‘జెడ్’ ఆకారంలో ఉన్న మలుపుల్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వేగంగా వచ్చే వాహనాలు దగ్గరికి వచ్చే వరకు ఒకదానికొకటి కనిపించక పోవడంతో ఢీకొని ప్రయాణికులు ప్రమాదాల పాలవుతున్నాయి. ఈ మలుపులకు ఇరువైపులా స్పీడ్ బ్రేకర్లు కాని, హెచ్చరిక బోర్డులు కాని లేకపోవడంతో ప్రమాదాలు మరింత ఎక్కువతున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అధికారులు స్పందించి మలుపులో స్పీడ్‌బ్రేకర్లు ప్రయాణికులకు స్పష్టంగా కనిపించే విధంగా రేడియం స్టిక్కర్లతో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానిక మాజీ ఎంపీటీసీ సభ్యుడు రాగం పొలరాజు, బండి అబ్బు, కోట వీరవెంకటసత్యనారాయణ తదితరులు కోరుతున్నారు.

మండపేట మున్సిపల్ అధికారులు

కమిషనర్	9849905809
మేనేజర్	9849908186
డీఈ	9849769340
ఏఈ	9849906527
ఆర్వో	9849743832
ఆర్ఐ	7702155588
టీపీవో	9849986208
ఇన్‌చార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్, హెల్త్ అసిస్టెంట్	9849986209
ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్	9849639629
జేడీ పశు సంవర్ధక శాఖ	8985488562
హౌసింగ్ డీఈ	7093930423
హౌసింగ్ ఏఈ టౌన్	7093930491
రూరల్ సీఐ, టౌన్ ఇన్‌చార్జ్	9440796537
టౌన్ ఎస్సై	8332957926
లేబర్ ఆఫీసర్	9492555059
ఫైర్ ఆఫీసర్	9963727741
ఇన్‌చార్జ్ ఆర్టీవో	9154294653
పోస్టుమాస్టర్	08855231890
ఎక్సైజ్ సీఐ	9440902412
సబ్ రిజిస్ట్రారు	7093921407

కపిలేశ్వరపురం మండలం కార్యదర్శులు

కపిలేశ్వరపురం-1	కె.శివచక్రవర్తి	9948970046
కపిలేశ్వరపురం-2	కె.పండు	9441818405
తాతపూడి	బ్రహ్మాజీరావు	9381725156
అంగర-1	ఆర్ఎంవీవీఎస్ ఈశ్వరరావు	9618861999
అంగర-2	మహమ్మద్ అలీ షేక్	9652244131
పడమర ఖండ్రిక	పి.సత్తిబాబు	9676273393
వెదురుమూడి	వై. శారద	8790515028
వల్లూరు	కె.సత్తిబాబు	9959545391
నేలటూరు	పి.మోహన్	8008707882
నిడసనమెట్ట	జి.విజయ్‌కుమార్	9550096513
వడ్లమూరు	పి.వెంకటేశులు	8919435971
నల్లూరు	పి.రమేష్	9618988149
కాలేరు	యు.సుప్రియ	7981281398
అచ్యుతాపురం	జి.దేవీప్రసన్న	550124927
టేకి	కె.రామకృష్ణ	9951480999
టేకి	ఎస్.శ్రీనివాసు	8978306474
కేదారిలంక	కె.యశ్వంత్‌కుమార్	7780276777
మాచర	జి.చినబాబు	99853 84544

అధికారుల ఫోన్ నంబర్లు

రాయవరం మండలం

తహసీల్దారు	9849903905
ఎంపీడీవో	9912191666
మండల విద్యాశాఖాధికారి1	9948523380
మండల విద్యాశాఖాధికారి2	7013074928
పోలీసు స్టేషన్	08857235333
సబ్‌ఇన్‌స్పెక్టరు	9440904843
రాయవరం పీహెచ్‌సీ వైద్యాధికారులు	8309351543, 7013003149
మాచవరం పీహెచ్‌సీ వైద్యాధికారులు	8501002004, 8639015670
మండల వ్యవసాయాధికారి	8886613579
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీవో	7702072648
డ్వాక్రా ఏపీఎం	9154081283
మండల ఇంజినీరింగ్ అధికారి	9502377535
విద్యుత్‌శాఖ ఏఈ	9440812651
హౌసింగ్ ఏఈ	7093930489
మండల పశువైద్యాధికారి	8074154935
ఉద్యానవన శాఖ అధికారి	8712625211
గ్రామీణ నీటి పారుదల శాఖ ఏఈ	9100121182